WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

8-12-2025



## ఖమ్మం వన్‌టౌన్ సీఐ ఖబడ్దార్



ఖమ్మం జిల్లా రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత పువ్వాడ అజయ్ కుమార్ అధికార కాంగ్రెస్ పార్టీపైనా, పోలీసుల తీరుపైనా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరికల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఖమ్మం వన్‌టౌన్ సీఐను లక్ష్యంగా చేసుకొని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## నేడు మధిరకు నాగబాబు సతీమణి



మధిర మండలం మాటురుపేట గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ రాజకీయ వాతా వరణం ఒక్కసారిగా వేడెక్కింది. గ్రామంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు జనసేన పార్టీ ముఖ్య నేత, ఎంఎల్సీ కొణిదల నాగేంద్రబాబు సతీమణి పద్మజా సోమవారం మాటురుపేట గ్రామానికి రానున్నారు. మాటురుపేట సర్పంచ్ బరిలో జనసేన, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఉమ్మడి బలపరిచిన అభ్యర్థిగా తోట దీపకళ పోటీ చేస్తున్నారు.

## సంక్షేమ రంగానికే ఖమ్మం' దిక్సూచి

* పేద విద్యార్థుల కళ్లలో కోటి కాంతులు..
* అమ్మ లేని లోటు తీరుస్తున్న ఆత్మీయత.
* కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ హాస్టళ్లు.. ఇది కదా అసలైన ప్రజాపాలన!
* ఆకలి రాత మార్చారు.. ఆరోగ్య బాట వేశారు.
* నాడు సమస్యల నిలయాలు.. నేడు చదువుల దేవాలయాలు.
* ఖమ్మం జిల్లాలో సంక్షేమ హాస్టళ్ల సరికొత్త చరిత్ర!
* గుప్పెడు మెతుకు కాదు.. గుండె నిండా ప్రేమ.. విద్యార్థుల భవితకు బంగారు బాట!



## కంది సుబ్బారెడ్డి పాత్ర మరువలేం

మండలంలో కిష్టాపురం, పాత రెడ్డిపాలెం గ్రామపంచాయతీల సర్పంచులు ఏకగ్రీవం కావడంలో కీలకపాత్ర పోషించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది సుబ్బారెడ్డిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కిష్టాపురం సర్పంచ్ కారం పాపారావు, పాత రెడ్డిపాలెం సర్పంచ్ సాగబోయిన నాగ కుమారి ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.





# ఖమ్మం పల్లెల్లో పొలిటికల్ హీట్

* రేపటితో ప్రచారానికి ఎండ్ కార్డ్!
* ఓట్ల కోసం నోట్ల కట్టలు.. ఖమ్మం పల్లెల్లో నిద్రలేని రాత్రులు!
* ఖమ్మం జిల్లాలో 19 పల్లెలు క్లీన్ స్వీప్!
* ఒకవైపు రణరంగం.. మరోవైపు ఏకగ్రీవం.. ఖమ్మం ఎన్నికల్లో డబుల్ ధమాకా!
* మైకులు బంద్.. వ్యూహాలు మొదలు.. ఖమ్మం పల్లెల్లో క్లైమాక్స్ సీన్!

ఖమ్మం జిల్లావ్యాప్తంగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికల మొదటి విడత ఘట్టం ఆఖరి దశకు చేరుకుంది. రేపటితో ప్రచార పర్వం ముగియనుండటంతో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ కోలాహలం నెలకొంది. జిల్లాలోని మధిర, బోనకల్, వైరా ,కొణిజర్ల ,చింతకాని వంటి మండలాల్లో తొలి విడత ఎన్నికలు జరుగుతుండటంతో ఇక్కడ రాజకీయ సమీకరణాలు గంటగంటకూ మారుతున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ తమ పట్టు నిలుపుకోవాలని ప్రయత్నిస్తుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు తమ ఉనికిని చాటుకునేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. బహిరంగ ప్రచారం రేపటితో ముగియనుండటంతో అభ్యర్థులు ఇక "డోర్ టు డోర్" మేనేజ్‌మెంట్‌పైనే పూర్తి దృష్టి సారించారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు విందులు, వినోదాలు ఏర్పాటు చేయడం జోరుగా సాగుతోంది.

### జిల్లాలో ఏకగ్రీవాల జైత్రయాత్ర .. కామేపల్లి టాప్

ఎన్నికల పోటీ మరియు ప్రలోభాల పర్వం ఒకవైపు కొనసాగుతుండగానే, మరోవైపు జిల్లాలోని 19 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమై ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాయి. జిల్లా పంచాయతీ అధికారి విడుదల చేసిన అధికారిక నివేదిక ప్రకారం, ఈ గ్రామాల్లో సర్పంచ్ మరియు వార్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ జాబితాలో కామేపల్లి మండలం అగ్రస్థానంలో నిలిచి జిల్లాకే ఆదర్శంగా మారింది. ఈ ఒక్క మండలంలోనే అత్యధికంగా 6 పంచాయతీలు ఏకగ్రీవం కావడం గమనార్హం. తర్వాతి స్థానాల్లో తిరుమలాయపాలెం మండలంలో 4, నేలకొండపల్లి మరియు కుసుమంచి మండలాల్లో చెరో 3, ఖమ్మం రూరల్ మండలంలో 2, ముదిగొండ మండలంలో ఒక గ్రామం ఏకగ్రీవాల జాబితాలో చేరాయి. ముఖ్యంగా గిరిజన తండాలు ఐకమత్యంతో ఏకగ్రీవాలకు జై కొట్టడం సామాజిక మార్పుకు నిదర్శనంగా నిలుస్తోంది.

# సంక్షేమ రంగానికే ఖమ్మం దిక్సూచి

* పేద విద్యార్థుల కళ్లలో కోటి కాంతులు..
* అమ్మ లేని లోటు తీరుస్తున్న ఆత్మీయత.
* కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ హాస్టళ్లు.. ఇది కదా అసలైన ప్రజాపాలన!
* ఆకలి రాత మార్చారు.. ఆరోగ్య బాట వేశారు.
* నాడు సమస్యల నిలయాలు.. నేడు చదువుల దేవాలయాలు.
* ఖమ్మం జిల్లాలో సంక్షేమ హాస్టళ్ల సరికొత్త చరిత్ర!
* గుప్పెడు మెతుకు కాదు.. గుండె నిండా ప్రేమ.. విద్యార్థుల భవితకు బంగారు బాట!



**ఖమ్మం, మహా:** సాధారణంగా సమాజంలో ప్రభుత్వ హాస్టల్ అంటే ఒక చిన్నచూపు ఉంటుంది. నీళ్ల చారు, ఉడకని అన్నం, అపరిశుభ్రమైన గదులు, పట్టించుకోని వార్డెన్లు.. ఇదీ ఒకప్పుడు మన కళ్ల ముందు మెదిలే చిత్రం. కానీ, ఆ చిత్రపటాన్ని పూర్తిగా చింపివేసి, దాని స్థానంలో ఒక అద్భుతమైన వర్ణచిత్రాన్ని ఆవిష్కరించింది ఖమ్మం జిల్లా యంత్రాంగం. "మా పిల్లలు హాస్టల్ లో ఉంటే చిక్కిపోతారు" అని భయపడే తల్లిదండ్రులు, ఇప్పుడు "మా పిల్లలు అక్కడ ఉంటేనే ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటారు" అని గర్వంగా చెప్పుకునే స్థాయికి ఖమ్మం సంక్షేమ హాస్టళ్లు ఎదిగాయి. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో జరుగుతున్న ఈ నిశ్శబ్ద విప్లవం, రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు ఒక కేస్ స్టడీగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన నిధులను, అధికారుల మానవత్వంతో జోడించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న వైనంపై ప్రత్యేక కథనం.

## ఆకలిని జయించి, ఆకాశం వైపు చూస్తున్న విద్యార్థులు

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విస్తరించి ఉన్న సంక్షేమ వసతి గృహాలు ఇప్పుడు కేవలం భవనాలు కావు, అవి వేలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్తును నిర్మించే కర్మాగారాలుగా మారాయి. జిల్లాలో ఉన్న 52 ఎస్సీ, 33 ఎస్టీ, మరియు 44 బీసీ హాస్టళ్లలో అడుగుపెడితే కనిపించే దృశ్యాలు కార్పొరేట్ రెసిడెన్షియల్ పాఠశాలలను తలపిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా హాస్టల్ విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు వికసిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం.. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు మరియు వాటిని క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేస్తున్న అధికారుల చిత్తశుద్ధి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డైట్ చార్జీలను భారీగా పెంచడం విద్యార్థుల పాలిట వరంలా మారింది. అయితే, పెరిగిన నిధులు పక్కదారి పట్టకుండా, అవి చివరి గింజ వరకు విద్యార్థి కడుపుకే చేరాలన్న జిల్లా కలెక్టర్ కఠిన ఆదేశాలు ఇక్కడ అద్భుత ఫలితాలను ఇస్తున్నాయి.

## పంచభక్ష్య పరమాన్నం.. అమ్మ చేతి వంటను మరిపించేలా

ఒకప్పుడు హాస్టల్ భోజనం అంటే అయిష్టంగా తినే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు ఖమ్మం హాస్టళ్లలో పరిస్థితి మారింది. భోజన సమయం ఎప్పుడు అవుతుందా అని విద్యార్థులు ఎదురుచూసేలా మెనూలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. వారం రోజులూ ఒకే రకమైన సాంబారు కాకుండా, రుచికరమైన కూరలు, వేడి వేడి అన్నం వడ్డిస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం మరియు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. వారానికి రెండు సార్లు నోరూరించే చికెన్, ప్రతిరోజూ ఉడికించిన గుడ్డు, సాయంత్రం వేళల్లో ఆకలి తీర్చేందుకు పండ్లు, రాగి జావ వంటి బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నారు. ఈ పౌష్టికాహారం వల్ల విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, వారిలో చురుకుదనం పెరిగి చదువుపై ఏకాగ్రత పెరుగుతోందని ఉపాధ్యాయులు సైతం కితాబిస్తున్నారు.





## అధికారులా.. లేక ఆత్మీయ బంధువులా?

ఈ విజయానికి వెన్నెముకగా నిలుస్తోంది జిల్లా అధికారుల బృందం. కేవలం కార్యాలయాల్లో కూర్చొని ఆదేశాలు జారీ చేయడం కాకుండా, క్షేత్రస్థాయిలోకి దిగి పనిచేస్తున్నారు. బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ గుడికందుల జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ డిడి విజయలక్ష్మి వంటి అధికారులు హాస్టళ్ల నిర్వహణను ఒక యజ్ఞంలా భావిస్తున్నారు. వీరు తరచుగా హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేయడమే కాకుండా, విద్యార్థులతో పాటు నేల మీద కూర్చొని భోజనం చేస్తూ, వంటల రుచిని స్వయంగా పరీక్షిస్తున్నారు. "అమ్మా.. అన్నం బాగుందా? ఇంకా ఏమైనా కావాలా?" అని అధికారులు ఆప్యాయంగా అడుగుతుంటే, తల్లిదండ్రులకు దూరంగా ఉన్న ఆ చిన్నారుల కళ్లలో ఆనందం వెల్లివిరుస్తోంది. స్పెషల్ ఆఫీసర్ల నిరంతర పర్యవేక్షణ, వార్డెన్ల బాధ్యతాయుత ప్రవర్తన వెరసి.. హాస్టళ్లలో ఒక కుటుంబ వాతావరణం ఏర్పడింది.

## సమగ్ర వికాసానికి బాటలు

ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పి క్యాంపులో ఉన్న హాస్టళ్లను చూస్తే ఆశ్చర్యం కలగకమానదు. పరిశుభ్రమైన పరిసరాలు, తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం, దోమల బెడద లేకుండా తీసుకుంటున్న జాగ్రత్తలు.. ఇలా ప్రతి చిన్న విషయంలోనూ అధికారులు శ్రద్ధ వహిస్తున్నారు. కేవలం తిండి, నిద్ర మాత్రమే కాకుండా విద్యార్థుల సమగ్ర వికాసంపై దృష్టి సారించారు. ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహిస్తూనే, వారిలో మానసిక ఉల్లాసం కోసం క్రీడలు మరియు వినోద కార్యక్రమాలను కూడా ప్రోత్సహిస్తున్నారు. అధికారుల మధ్య ఉన్న ఐక్యమత్యం, సమన్వయం కారణంగానే ఇంతటి భారీ వ్యవస్థ ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా సాగుతోంది. " పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదు, ఆకలి ఆశయాలను చంపకూడదు అనే లక్ష్యంతో ఖమ్మం జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషి నిజంగా అభినందనీయం. ఈ ఒరవడి ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో ఈ హాస్టళ్ల నుండి ఎంతో మంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, డాక్టర్లు, ఇంజనీర్లు తయారై దేశానికి సేవ చేస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఖమ్మం మోడల్ ఇప్పుడు రాష్ట్రానికే ఒక ఆదర్శం!

### ఉన్నత అధికారుల సూచనతో సంక్షేమ హాస్టల్స్ పురోగతి సాధిస్తున్నాయి: కోటపాటి రుక్మారావు హాస్టల్ వార్డెన్



రాష్ట్ర ప్రభుత్వం మెస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం ఫలితంగా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తాము ఉన్నత అధికారుల పర్యవేక్షణతో వారి సూచనలను చేసుకుని విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం. విద్యార్థుల భవిష్యత్తు కోసమే తమ కృషి నిరంతరపాయంగా కొనసాగుతుంది.

### మెస్ సరిపడు అందించ గలుగుతున్నాం: స్టాలిన్ హాస్టల్ వార్డెన్



రాష్ట్ర ప్రభుత్వం ధరలు కనుగొనంగా మిస్ కాస్మోటిక్ చార్జీలు పెంచడం ఫలితంగా విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారాన్ని సరిపడు అందిస్తున్నాం. మెస్ విషయంలో ఎటువంటి ఇబ్బంది రాకుండా తగిన విధంగా చర్యలు తీసుకుంటున్నాం..

### ప్రభుత్వ సహకారంతోనే విద్యార్థులకు ఉన్నతికి కృషి: రమేష్ వార్డెన్

రాష్ట్ర ప్రభుత్వం అట్టడుగు వర్గాల ప్రయోజనం కోసం చేస్తున్న ప్రయత్నానికి మా సహకారం అందిస్తున్న మరింత సహకారం ప్రభుత్వాన్నించే అందితే విద్యార్థులు భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాం

# ఖమ్మం పల్లెల్లో పొలిటికల్ హీట్

**ఖమ్మం బ్యూరో, మహా:** ఖమ్మం జిల్లావ్యాప్తంగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికల మొదటి విడత ఘట్టం ఆఖరి దశకు చేరుకుంది. రేపటితో ప్రచార పర్వం ముగియనుండటంతో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ కోలాహలం నెలకొంది. జిల్లాలోని ప్రధాన డివిజన్లైన కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు వంటి మండలాల్లో తొలి విడత ఎన్నికలు జరుగుతుండటంతో ఇక్కడ రాజకీయ సమీకరణాలు గంటగంటకూ మారుతున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ తమ పట్టు నిలుపుకోవాలని ప్రయత్నిస్తుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు తమ ఉనికిని చాటుకునేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. బహిరంగ ప్రచారం రేపటితో ముగియనుండటంతో అభ్యర్థులు ఇక "డోర్ టు డోర్" మేనేజ్‌మెంట్‌పైనే పూర్తి దృష్టి సారించారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు విందులు, వినోదాలు ఏర్పాటు చేయడం జోరుగా సాగుతోంది. యువతను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు ప్రత్యేక తాయిలాలు ప్రకటిస్తున్నారు. జిల్లాలోని సరిహద్దు గ్రామాలపై ఎక్సైజ్ శాఖ నిఘా పెట్టినప్పటికీ, మద్యం ఏరులై పారుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేపు సాయంత్రం ప్రచారం ముగిసిన తర్వాత, పోలింగ్ జరిగే వరకు మధ్యలో ఉండే 48 గంటల సమయం అత్యంత కీలకం కానుంది. ఈ సమయంలోనే ఓటుకు నోటు పంపిణీ, ప్రత్యర్థి వర్గాల ఓట్లను చీల్చే వ్యూహాలు, కుల సంఘాల మద్దతు కూడగట్టడం వంటి తెరవెనుక రాజకీయాలు ముమ్మరంగా సాగనున్నాయి. సత్తుపల్లి, మధిర, పాలేరు వంటి నియోజకవర్గాల్లోని తొలి విడత మండలాల్లో తమ మద్దతుదారులను గెలిపించుకునేందుకు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కూడా ప్రత్యేక దృష్టి సారించారు.



### రికార్డు స్థాయి పోటీ

జిల్లాలో జరుగుతున్న ఈ ఎన్నికల్లో పోటీ తీవ్రత ఏ స్థాయిలో ఉందో అధికారుల గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1686 వార్డులకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయగా, ఆశ్చర్యకరంగా ఎక్కడా నామినేషన్లు దాఖలు కాని పరిస్థితి లేదు. ఇందులో 306 వార్డులలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికవడంతో అక్కడ పోలింగ్ అవసరం లేకుండా పోయింది. ఇక మిగిలిన 1380 వార్డు స్థానాలకు ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఈ 1380 వార్డుల కోసం ఏకంగా 3227 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. అంటే సగటున ఒక్కో వార్డుకు ఇద్దరు నుండి ముగ్గురు అభ్యర్థులు నువ్వా-నేనా అన్నట్లుగా పోటీ పడుతున్నారు. వార్డు సభ్యుల కోసం ఇంతటి గట్టి పోటీ నెలకొనడం గ్రామీణ రాజకీయాల్లో పెరిగిన ఆశావహుల సంఖ్యను సూచిస్తోంది.

### ఏకగ్రీవ విజేతలు

ఏకగ్రీవమైన గ్రామాలను, అక్కడ సర్పంచులుగా ఎన్నికైన వారి వివరాలను పరిశీలిస్తే ఆసక్తికర అంశాలు వెలుగుచూశాయి. కామేపల్లి మండలంలో గిరిజన మహిళల హవా నడిచింది. ఇక్కడ జోగ్గూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా భూక్యా సైదమ్మ ఏకగ్రీవంగా ఎన్నికై సంచలనం సృష్టించగా, కెప్టెన్ బంజారా సర్పంచ్‌గా ఆరేం అచ్చమ్మ పగ్గాలు చేపట్టారు. అలాగే జగన్నాధ తండాలో బానోత్ దీను, లాల్యా తండాలో మాలోత్ సౌజన్య, పాతలింగాలలో కిన్నెర సుజాత, ఊటుకూరులో ఈసం హనుమంతరావులు సర్పంచులుగా ఏకగ్రీవ విజయం సాధించి రికార్డు సృష్టించారు. తిరుమలాయపాలెం మండలంలో కూడా ఏకగ్రీవాల సందడి కనిపించింది. ఇక్కడ లక్ష్మీదేవిపల్లి సర్పంచ్‌గా వెంకన్న మూడ్ (వెంకట్ నాయక్), హైందర్ సాయిపేటలో బానోత్ చీమ్లా, ఎర్రగడ్డలో నల్లమల్ల కీర్తి, తిమ్మక్కపేటలో రేపాకుల సుభద్ర, హస్నాబాద్‌లో కొవ్వూరి పద్మ సర్పంచులుగా ఏకగ్రీవంగా ఎన్నికై గ్రామాభివృద్ధికి బాటలు వేశారు.అలాగే నేలకొండపల్లి మండలంలో ఆచార్లగూడెం సర్పంచ్‌గా కొలికపోగు ఉప్పలమ్మ ఏకగ్రీవంగా ఎన్నికవడం విశేషం. ఇదే మండలంలోని అజయ్ తండా నుండి తేజావత్ శివాజీ, కట్టుకాచారం నుండి భానావత్ సైదులు సర్పంచులుగా ఏకగ్రీవమయ్యారు. కుసుమంచి మండలంలో చంద్యా తండా సర్పంచ్‌గా బొంగా నాయక్ బానోత్, లాల్సింగ్ తండా నుండి భూక్యా సావిత్రి, అజ్మీరా హీరామన్ తండా నుండి అజ్మీరా ఆమని, పాలేరు నుండి నాగేశ్వర రావు బానోత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మం రూరల్ మండలంలో దారెడు గ్రామానికి బత్తుల వెంకటేశ్వర్లు, పల్లెగూడెం గ్రామానికి చుండూరి సృజన ఏకగ్రీవ సర్పంచులుగా ఎంపిక కాగా, ముదిగొండ మండలం వల్లభిలో బిచ్చాల బిక్షం ఏకగ్రీవ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. సర్పంచ్ స్థానాలతో పాటు జిల్లా వ్యాప్తంగా రిజర్వేషన్ల వారీగా ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఓసీ వర్గాలకు చెందిన వందలాది మంది అభ్యర్థులు వార్డు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ధృవీకరించారు. మొత్తానికి రేపటితో మైకులు మూగబోయినా, లోలోపల రాజకీయ వేడి మాత్రం పోలింగ్ ముగిసే వరకు చల్లారేలా లేదు. డిసెంబర్ 11న వెలువడే ఫలితాలు ఖమ్మం జిల్లా రాజకీయ ముఖచిత్రంపై స్పష్టతనివ్వనున్నాయి.

### జిల్లాలో ఏకగ్రీవాల జైత్రయాత్ర

ఎన్నికల పోటీ మరియు ప్రలోభాల పర్వం ఒకవైపు కొనసాగుతుండగానే, మరోవైపు జిల్లాలోని 19 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమై ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాయి. జిల్లా పంచాయతీ అధికారి విడుదల చేసిన అధికారిక నివేదిక ప్రకారం, ఈ గ్రామాల్లో సర్పంచ్ మరియు వార్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ జాబితాలో కామేపల్లి మండలం అగ్రస్థానంలో నిలిచి జిల్లాకే ఆదర్శంగా మారింది. ఈ ఒక్క మండలంలోనే అత్యధికంగా 6 పంచాయతీలు ఏకగ్రీవం కావడం గమనార్హం. తర్వాతి స్థానాల్లో తిరుమలాయపాలెం మండలంలో 4, నేలకొండపల్లి మరియు కుసుమంచి మండలాల్లో చెరో 3, ఖమ్మం రూరల్ మండలంలో 2, ముదిగొండ మండలంలో ఒక గ్రామం ఏకగ్రీవాల జాబితాలో చేరాయి. ముఖ్యంగా గిరిజన తండాలు ఐకమత్యంతో ఏకగ్రీవాలకు జై కొట్టడం సామాజిక మార్పుకు నిదర్శనంగా నిలుస్తోంది.

## నేడు మధిరకు నాగబాబు సతీమణి

**ఖమ్మం, మహా:** మధిర మండలం మాటురుపేట గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గ్రామంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు జనసేన పార్టీ ముఖ్య నేత, ఎంఎల్సీ కొణిదల నాగేంద్రబాబు సతీమణి పద్మజా సోమవారం మాటురుపేట గ్రామానికి రానున్నారు. మాటురుపేట సర్పంచ్ బరిలో జనసేన, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఉమ్మడి బలపరిచిన అభ్యర్థిగా తోట దీపకళ పోటీ చేస్తున్నారు. ఆమె విజయాన్ని కాంక్షిస్తూ, కూటమి శ్రేణులలో ఉత్సాహాన్ని నింపేందుకు పద్మజా స్వయంగా ప్రచార రంగంలోకి దిగుతుండటం నియోజకవర్గంలో ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ విషయాన్ని జనసేన పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్ అధికారికంగా తెలియజేశారు. సోమవారం జరగనున్న ఈ ప్రచార కార్యక్రమంలో పద్మజా ఇంటింటికీ తిరుగుతూ తోట దీపకళ కి మద్దతు కూడగట్టనున్నారు. పద్మజా పర్యటన నేపథ్యంలో నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, అలాగే మిత్రపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తాళ్లూరి డేవిడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, తోట దీపకళ అఖండ విజయానికి బాటలు వేయాలని ఆయన కోరారు.



Follow: @ANNTELUGU
8-12-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ann తెలుగు



# ఏకగ్రీవమైన సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే పాయం

**పినపాక,మహా:** మండలం లో కిష్టాపురం, పాత రెడ్డిపాలెం గ్రామపంచాయతీల సర్పంచులు ఏకగ్రీవం కావడంలో కీలకపాత్ర పోషించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది సుబ్బారెడ్డిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కిష్టాపురం సర్పంచ్ కారం పాపారావు, పాత రెడ్డిపాలెం సర్పంచ్ సాగబోయిన నాగ కుమారి ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఇద్దరు సర్పంచులను శాలువాతో ఎమ్మెల్యే పాయం సత్కరించారు. ఇద్దరు సర్పంచులు ఏకగ్రీవం చేయడంలో ప్రముఖ పాత్ర వహించిన కంది సుబ్బారెడ్డిని సైతం శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ సర్పంచ్ పదవిని బాధ్యతగా స్వీకరించాలని, పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. సర్పంచులను ఏకగ్రీవం చేసిన ప్రజలకు ప్రత్యేకంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలోనే ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దుతా



**నేలకొండపల్లి, డిసెంబర్ 7 మహా:** నేలకొండపల్లి మండల కేంద్రంలోని మంగాపురం గ్రామపంచాయతీ ని జిల్లాలోనే మోడల్ ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి ధీరావత్ అశోకా రాణి పేర్కొన్నారు. పంచాయతీలో ఆదివారం ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మంగాపురం పంచాయతీ ని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో పంచాయతీ ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తా అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి... ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చానని అన్నారు. ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే... మంగాపురం తండా గ్రామపంచా ని అన్ని రకాలు గా అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని అన్నారు. స్థానిక ఆడబిడ్డ గా మంగాపురం లో ప్రజలు ఎదుర్కుంటున్న పలు సమస్యల ను దశల వారీగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. తన గెలుపు కోసం అహర్నిషలు శ్రమిస్తున్న కాంగ్రెస్, టీడీపీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఈ PACS రాజారంపేట సొసైటీ అధ్యక్షులు దిరావత్ బాలాజీ,చెరువు మాదారం మత్స్యశాఖ ఉపాధ్యక్షులు దీరావతు రాధాకృష్ణమూర్తి,భూక్యా వెంకటేశ్వర్లు,ధనావత్ బజా,భూక్యా కిషన్,తేజావత్ గీలా, మహిళా కాంగ్రెస్ నాయకురాలు దిరావతు శాంతి,యువజన కాంగ్రెస్ నాయకులు ధనావతు హరీష్, ధనావదు సాయి కృష్ణ, ధనావత్ పండు,పాల్త్య బాలరాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో పలు కుటుంబాలు చేరిక



**పినపాక(కరకగూడెం), మహా:** మణుగూరు మండలం ప్రజా భవన్ లో కరకగూడెం మండలానికి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వారికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.కరకగూడెం మాజీ ఎంపీటీసీ వట్టం సురేందర్, ఏదుల్ల రఘునాథరావు,బట్టుపల్లి గ్రామపంచాయతీ నుండి కుంటి గొర్ల లింగయ్య, వట్టం తిరుపతయ్య, బోడ కావ్య, మండికి సూర్యకాంతంఅలాగే కరకగూడెం మండలానికి చెందిన మొత్తం 30 కుటుంబాలు కాంగ్రెస్ లో జాయిన్ అయ్యాయి.ఈ కార్యక్రమంలో కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇగ్బాల్ హుస్సేన్ , టి పీసీసీ మెంబర్ చందా సంతోష్, మణుగూరు మండల అధ్యక్షులు పీరి నాకి నవీన్ , ఎర్ర సురేష్ తోలం నాగేశ్వరరావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# అభివృద్ధి చేసి చూపిస్తా, బుక్య కాలేజీ



**తల్లాడ, (మహా ):-** తల్లాడ మండల, పరిధిలో తెలుగువరం గ్రామం నుంచి, మాట్లాడుతూ ఊరి సమస్యలన్నీ నేనే నెరవేరుస్తా, డ్రైనేజీ సమస్యలు,ఊర్లో ఉన్న కోతులు సమస్యలు, కుక్కల సమస్యలు, ఊరి పరిశుభ్రత గురించి నిత్యం ఆలోచిస్తా, తెల్లగా వరం,గ్రామ ప్రజలతో మాట్లాడుతూ. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మట్టరాగమయి దయానంద్ నాయకత్వంలో 200 యూనిట్లు విద్యుత్, సబ్సిడీ గ్యాస్ 500 రూపాయలకే, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, సన్న బియ్యం మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ అభివృద్ధి ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. తెలగా వరం,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.తల్లాడ,

(మహా ):- తల్లాడ మండల, పరిధిలో తెలుగువరం గ్రామం నుంచి, మాట్లాడుతూ ఊరి సమస్యలన్నీ నేనే నెరవేరుస్తా, డ్రైనేజీ సమస్యలు,ఊర్లో ఉన్న కోతులు సమస్యలు, కుక్కల సమస్యలు, ఊరి పరిశుభ్రత గురించి నిత్యం ఆలోచిస్తా, తెల్లగా వరం,గ్రామ ప్రజలతో మాట్లాడుతూ. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మట్టరాగమయి దయానంద్ నాయకత్వంలో 200 యూనిట్లు విద్యుత్, సబ్సిడీ గ్యాస్ 500 రూపాయలకే, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, సన్న బియ్యం మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ అభివృద్ధి ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. తెలగా వరం,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దగ్గుల రఘుపతి రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు



**తల్లాడ, మహా:** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దగ్గుల రఘుపతి రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారంలో భాగంగా స్థానిక సృష్టికర్త ఏసు క్రీస్తు రాజుసువార్త మినిస్ట్రీ మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ లు పరంజ్యోతి అజయ్ బాబు కన్నబాబు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘుపతి రెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మట్టరాగమయి దయానంద్ నాయకత్వంలో 200 యూనిట్లు విద్యుత్, సబ్సిడీ గ్యాస్ 500 రూపాయలకే, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, సన్న బియ్యం మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ అభివృద్ధి ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. తల్లాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

# ఖమ్మం వన్‌టౌన్ సీఐ ఖబడ్దార్

- స్టేషన్ ముందు బైఠాయిస్తా
- మీ సర్వీస్ లెక్కరాసి వడ్డీతో సహా చెల్లిస్తాం
- పువ్వాడ అజయ్ మాస్ వార్నింగ్
- అధికారం ఎవరికీ శాశ్వతం కాదు
- కేసీఆర్ 3.0 'రప్ప రప్ప' ఖాయం.
- గ్యారెంటీలు అటకెక్కాయి.. స్కూటీలు లేవు, తులం బంగారం లేదు
- పేదోడి పొట్టకొట్టి చేసేది అభివృద్ధి కాదు.. ఆ బోర్డులన్నీ మేం వేసినవే
- కాంగ్రెస్ సర్కార్ పై మాజీ మంత్రి ధ్వజం




**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత పువ్వాడ అజయ్ కుమార్ అధికార కాంగ్రెస్ పార్టీపైనా, పోలీసుల తీరుపైనా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరికల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఖమ్మం వన్‌టౌన్ సీఐను లక్ష్యంగా చేసుకొని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలు తీరును ఎండగడుతూ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఖమ్మంలో జరిగిన పార్టీ చేరికల కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన ప్రసంగంతో రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించారు. ముఖ్యంగా పోలీసుల వైఖరిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ యువకులను, కార్యకర్తలను పోలీసులు సతాయిస్తున్నారని, అధికారం ఉందని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఖమ్మం వన్‌టౌన్ సీఐని ఉద్దేశించి మాట్లాడుతూ.. "బిడ్డా జాగ్రత్త.. లేకపోతే రేపు మీ స్టేషన్ ముందే బైఠాయిస్తా" అంటూ బహిరంగ హెచ్చరిక జారీ చేశారు. తమ కార్యకర్తలపై గంజాయి ప్యాకెట్లు పెట్టి తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, భయపెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. తాము పోరాటాల పురిటిగడ్డ నుంచి వచ్చిన వాళ్లమని, ఇలాంటి ఉడత ఊపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. పోలీసుల సర్వీసు ఎంతో, ఎక్కడెక్కడ పనిచేశారో అన్ని చిట్టాలు తమ వద్ద ఉంటాయని, తాము అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని, అప్పుడు పూలల్లో పెట్టి చూసుకుంటామంటూ వ్యంగ్యంగా హెచ్చరించారు. కేసీఆర్ 3.0 పాలన రాబోతోందని, అది "రప్ప రప్ప" ఉంటుందని వ్యాఖ్యానించారు. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన, హామీల అమలుపై పువ్వాడ ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్, రెండేళ్లు గడుస్తున్నా ఏ ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని చెప్పారని, ఇప్పటివరకు ఎవరి ఖాతా లోనైనా ఆ డబ్బులు పడ్డాయా అని ప్రశ్నించారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద లక్ష రూపాయలతో పాటు ఇస్తామన్న తులం బంగారం ఏమైందని నిలదీశారు. ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని చెప్పారని, ఒకవేళ కాంగ్రెస్ వాళ్లు నిజంగా స్కూటీలు ఇచ్చి ఉంటే ఖమ్మం వైరా రోడ్డు మొత్తం ట్రాఫిక్ జామ్ అయ్యేదని, కానీ ఒక్క స్కూటీ కూడా ఇచ్చిన దాఖలాలు లేవని సెటైర్లు వేశారు. రూ. 500 గ్యాస్ హామీ కూడా నీరుగారి పోయిందని, రూ. 4000 నిరుద్యోగ భృతి ఏమైందో కాంగ్రెస్ నాయకులే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 9న ఇస్తామన్న హామీలన్నీ అటకెక్కాయని దుయ్యబట్టారు. ఖమ్మం నగరంలో జరుగుతున్న అభివృద్ధిని కూడా కాంగ్రెస్ ఖాతాలో వేసుకోవడంపై ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం నగరంలో కనిపిస్తున్న అభివృద్ధి, వెలుగుమట్ల పార్కు వంటివన్నీ కేసీఆర్ హయాంలో, తమ ప్రభుత్వంలో చేసినవేనని గుర్తు చేశారు. కేసీఆర్ హరితహారంలో భాగంగా తెచ్చిన పార్కుకు ఇప్పుడు కాంగ్రెస్ నేతలు బోర్డులు తగిలిం చుకుం టున్నారని ఎద్దేవా చేశారు. తాము వేలాదిమంది పేదలకు ఇళ్ల పట్టాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చి ఆదుకుంటే, నేటి పాలకులు పేదవాడి పొట్టకొట్టి ఇళ్లు కూలగొడుతూ దాన్ని అభివృద్ధి అని చెప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల ఇళ్లు కూల్చి చేసేది అభివృద్ధి కాదని హితవు పలికారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీలో ఉండి అధికారం అనుభవించిన కొందరు అవకాశ వాదులు, ఇప్పుడు కాంగ్రెస్ పంచన చేరి తమ కార్య కర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారం దరికీ కాలమే సమాధానం చెబుతుందని పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు.

## ప్రజల ఆదరణ మెండుగా ఉన్న మచ్చలేని మనిషి భూక్యా ప్రవీణ్

**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి సర్పంచ్ పదవి నామినేషన్ వేసిన భూక్యా ప్రవీణ్. పదవి లేని రోజుల్లో కూడా సామాన్య ప్రజల వెన్నంటూ వారి కష్ట సుఖాల్లో తోడుగా నిలిచిన మంచి సహృదయం కలిగిన వ్యక్తి భూక్యా ప్రవీణ్. వారిలో ఒకడు అయినటువంటి ప్రవీణ్ సర్పంచ్ అభ్యర్థిగా నిలపడడం వారికి ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అంటున్న గ్రామ ప్రజలు. ప్రజల అండదండలు మెండుగా ఉన్న తాను సర్పంచ్ అభ్యర్థిగా గెలవడం ఖాయం అంటున్నారు ఆ గ్రామానికి చెందిన ప్రజలు. ఏది ఏమైనాపటికి ప్రజల కోసం నిలబడి నిజాయితీగా ఉంటూ ఎటువంటి స్వలాభం కూడా ఆశించకుండా ప్రజల కోసమే కష్టపడే నేటి యువతరానికి చెందిన నాయకుడు భూక్య ప్రవీణ్. గతంలో ఆయన ప్రజల కోసం చేసిన సేవలే ఆయనని ఇప్పుడు సర్పంచ్ పదవిని ఎక్కించే దిశగా అడుగులు వేస్తున్నాయ్ అంటున్న గ్రామ ప్రజలు.



## అచ్యుతాపురంలో ఎన్నికల అవగాహన

### స్వేచ్ఛగా ఓటు వేయాలని ఎస్సై అఖిల పిలుపు



**అశ్వారావుపేట, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంతో అశ్వారావుపేట మండలం అచ్చుతాపురం గ్రామంలో ఆదివారం ఎన్నికల అవగాహన కార్యక్రమం ఎస్సై అఖిల పర్యవేక్షణలో నిర్వహించారు. ఎన్నికల సమయంలో ప్రతి ఓటరు భయాందోళనలేకుండా స్వేచ్ఛగా ఓటు వేయడం ప్రజాస్వామ్య బలానికి ప్రతీక అని ఎస్సై అఖిల పేర్కొన్నారు. ఓటు హక్కు వ్యక్తిగత బాధ్యతగా భావించి ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని సూచించారు. డబ్బు, బహుమతులు, మద్యం కోసం ఓటు వేయడం చట్టవిరుద్ధమని, ఇటువంటి అక్రమాలు గమనించిన వెంటనే 100 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఎన్నికల శాంతి భద్రతకు భంగం కలిగించే చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని ఎస్సై అఖిల హెచ్చరించారు. ఓటర్లు ఏ ఒత్తిడి లేకుండా, ఏ భయం లేకుండా ఓటు వేయడానికి పోలీసులు పూర్తి భద్రత కల్పిస్తారని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ సభ్య అభ్యర్థులు, పంచాయతీ కార్యదర్శి, పోలీస్ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల సంఘ నూతన కార్యవర్గం ఏర్పాటు



**సత్తుపల్లి, మహా:** ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘం సత్తుప్లలి డివిజన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం స్వామి వివేకానంద హ్యూమన్ ఎక్సలెన్సీ భవనంలో జరిగింది. డివిజన్ అధ్యక్షులుగా పసుపులేటి నాగేశ్వరరావు ( విశ్వశాంతి విద్యాలయం) మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పాలకొల్లు శ్రీనివాసరావు( శాంతినికేతన్ స్కూల్), గొబ్బూరి నాగరాజు ( శ్రీ సత్య సాయి విద్యానికేతన్), కార్యదర్శిగా ఈశ్వర్ (లక్ష్యా స్కూల్), కోశాధికారిగా చీకటి శ్రీనివాసరావు (గీతాంజలి స్కూల్), సంయుక్త కార్యదర్శులుగా ఎదుళ్ల మురళీకృష్ణ ( చైతన్య స్కూల్), జుజ్జురి చెన్నారావు ( సరస్వతి స్కూల్), గౌరవ అధ్యక్షులుగా లక్కినేని ప్రసాద్ ( ప్రతిభా స్కూల్),గౌరవ సలహాదారులుగా మందపాటి ప్రభాకర్ రెడ్డి ( కేపిఆర్ గౌతమ్ మోడల్ స్కూల్), కృష్ణారావు ( సెంచరీ స్కూల్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, రాష్ట్ర బాధ్యులు ఇస్మాయిల్, లక్కినేని ప్రసాద్ ఎన్నిక నిర్వహించారు. సత్తుపల్లి, వేంసూరు ,పెనుబల్లి, కల్లూరు విద్యాసంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

## పాయం ఆశీస్సులు అందుకున్న సర్పంచ్ అభ్యర్థి పూజారి రజిత



**బూర్గంపహాడ్ మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పూజారి రజిత నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆశీస్సులు తీసుకున్నారు మార్పు మొదలైందని విజయం సాధించి తన దగ్గరకు రావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎడమ కంటి పిచ్చిరెడ్డి, దుగ్గెంపూడి శేశి రెడ్డి,కాటం వెంకట్రామిరెడ్డి, ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, పూజారి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం



**పినపాక,మహా:** పినపాక మండలంలో 24 పోలింగ్ కేంద్రాలలో 174 బూతులలో ఈనెల 11వ తేదీన ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల సహాయ అధికారి సంకీర్త్ తెలియజేశారు. ఆదివారం ఆయన పినపాక మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ 28 వార్డు ఏకగ్రీవం ఆగినట్లుగా ఆయన తెలియజేశారు. 202 బూతులలో ఎన్నికలు జరగాల్సి ఉండగా ఏకగ్రీవం అయిన కేంద్రాలు తీసివేయగా 174 కేంద్రాల్లో ఎన్నిక జరుగుతుందని తెలిపారు.



రాస్తారోకో చేపట్టిన బిఆర్ఎస్ శ్రేణులు



రాస్తారోకో సందర్భంగా మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రేగా

# సమితి సింగారంలో ఉద్రిక్తత

## ప్రచార వేడి ముదురుతోంది..

**కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి : ఎమ్మెల్యే పాయం**

**కాంగ్రెస్ గుండాలపై చర్యలు తీసుకోవాలి: మాజీ ఎమ్మెల్యే రేగా..**

**రేగా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాస్తారోకో..**

**పెద్ద ఎత్తున రహదారులపై నిలిచిన వాహనాలు..**

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో సమితి సింగారం పంచాయతీ ఉద్రిక్తంగా మారింది. ఆదివారం ఉదయం సమితి సింగారం పంచాయతీ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అక్కడికి చేరుకున్న టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ప్రచార వాహనం కాంగ్రెస్ రేణుల వద్దనే నిలిపి మైకు ద్వారా ప్రచారం నిర్వహించడం వివాదానికి దారితీసింది. ఒకవైపు అభ్యర్థుల ప్రచారం జోరందుకోగా, మరోవైపు పార్టీల మధ్య ఆరోపణలు.. ప్రత్యారోపణలు తీవ్రతరం అవుతున్నాయి. ఇది ఇలా ఉండగా బిఆర్ఎస్ అభ్యర్థులు ఓటమి భయంతోనే కవ్వింపు చర్యలకు పాల్పడి గొడవలు సృష్టిస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు ఈ సందర్భంగా ఆరోపిస్తున్నారు.

### బిఆర్ఎస్ ప్రచార వాహనంపై దాడి.. ఉద్రిక్తత..

సంతి సింగారం పంచాయతీ పరిధిలోనే రాజీవ్ గాంధీ నగర్ లో ఆదివారం ఉదయం బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య జరిగిన ఓ వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. కాంగ్రెస్ ప్రేమలో చేస్తున్న ఇంటింటి ప్రచారం కార్యక్రమం వద్దకు బీఆర్ఎస్ ప్రచార వాహనం వచ్చి అక్కడే నిలిపి మీకు ద్వారా ప్రచారం నిర్వహించడంతో వివాదం చోటుచేసుకుంది. దీంతో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పార్టీ శ్రేణులతో పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్కు తరలివచ్చి ఫిర్యాదు చేశారు. పట్టణంలోని టిడిపి సెంటర్లో రాస్తారోకు దిగారు. సుమారు గంట మీద చేసిన రాస్తారోకోలో మాజీ ఎమ్మెల్యే రేగా.. సీఎం రేవంత్ రెడ్డి రౌడీయిజం నశించాలి.., కాంగ్రెస్ గుండాలను అరెస్ట్ చేయాలి అంటూ స్వయంగా నినదించారు. పార్టీ శ్రేణులు మానవహారంగా మారి రహదారిపై కూర్చొని నాలుగు దిక్కుల రాకపోకలను స్తంభింపజేశారు.

### పెద్ద ఎత్తున రహదారులపై నిలిచిన వాహనాలు..

ఊహించని విధంగా రాస్తారోకో చేపట్టడంతో సుమారు అరగంటకు పైగా రహదారులపై వాహనాలు నిలిచిపోయాయి. రద్దీ పెరగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాజీవ్ గాంధీ నగర్ లో వివాదం జరుగుతుందన్న సమాచారం అందిన వెంటనే ఎస్సై శ్రావణ్ కుమార్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. బిఆర్ఎస్ ప్రచార వాహనాన్ని అక్కడి నుంచి తరలించి కాంగ్రెస్ శ్రేణులను సముదాయించి వివాదానికి కారణమైన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు ప్రశాంతంగా తమ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. సకాలంలో పోలీసులు జోక్యం చేసుకుని శాంతింపజేయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

### కాంగ్రెస్ గుండాలపై చర్యలు తీసుకోవాలి : మాజీ ఎమ్మెల్యే రేగా..

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుండి గౌరీ ప్రచార వాహనంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారనే ఆరోపణలతో సమితి సింగారంలో ఉద్రిక్తత చెలరేగింది. డ్రైవర్‌ను బెదిరించడం, వాహనానికి అడ్డంకులు కల్పించడం పరిస్థితిని మరింత విషమం చేసింది. ఈ దాడిని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్రంగా ఖండించారు. ఈ ఎన్నికల్లో ప్రజాభిప్రాయం బిఆర్ఎస్ అనుకూలంగా మారిపోతుందన్న భయంతోనే కాంగ్రెస్ గుండాలు దాడులకు దిగుతున్నారన్నారు. వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఆగ్రహించిన బిఆర్ఎస్ శ్రేణులు మణుగూరు లోని టిడిపి సెంటర్ వద్ద రేగా నాయకత్వంలో రాస్తారోకో నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి గుండాయిజాన్ని ప్రోత్సహిస్తున్నాడని, దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను అరెస్టు చేయాలి అంటూ రేగా ఆవేశంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ రెండు వర్గాలుగా విడిపోయి బుద్ధి కోల్పోయినట్లుగా ప్రవర్తిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు.

### ఎన్నికల ప్రచారం ఇంకా వేడెక్కే సూచనలు..

ఘర్షణలతో ఎన్నికల వాతావరణం ఇంకా వేడెక్కనున్నట్లు రాజకీయ మేకలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే చిక్కుముడిగా మారుతున్న సమితి సింగారంలో పంచాయతీ పోలింగ్‌కి రోజులు దగ్గరపడు తున్న కొద్దీ ప్రచారం మరింత ఉద్రిక్తత సంతరించుకునే అవకాశం రాజకీయ వర్గాలు సూచిస్తున్నాయి.





### ప్రజా ప్రభుత్వం బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి: ఎమ్మెల్యే పాయం

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంచాయతీ పరిధిలో పర్యటిస్తూ ప్రజా ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థుల గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో భాగంగా సమితి సింగారం సాంబయ్య గూడెం పంచాయతీలలో పర్యటించి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరోగ్యానికిల పథకాల అమలుతో పాటు పేద ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపట్టారన్నారు. అభివృద్ధిని సంక్షేమాన్ని ఆశించే ప్రతి ఒక్కరు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సమితి సింగారం పంచాయతీలో వార్డ్ అభ్యర్థి గాండ్ల సురేష్ ప్రచారంలో భాగంగా వాగు మల్లారం వద్ద ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు ను శాలువాతో సత్కరించారు.

## రాజకీయ పోరులో ప్రజలే బలి పశువులు

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితి సింగారంలో ఎన్నికల ప్రచారం వేడెక్కుతుండగా.., ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో అకస్మాత్తుగా జరిగిన రాస్తారోకోతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ రాస్తారోకో కారణంగా రహదారులపై వాహనాలు పెద్దఎత్తున నిలిచిపోయాయి. ఎండలో బస్సులు, కార్లు, ఆటోలలో ప్రయాణిస్తున్న చిన్నారులు, మహిళలు, వృద్ధులు నిస్సహాయంగా ఇరుక్కుపోయారు. మా ఇబ్బందులకు ఎవరిది బాధ్యత..? అని ప్రజలు రహదారిపైనే ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం లేకుండా రాస్తారోకో చేసిన నాయకులదా..? లేక బిఆర్ఎస్ ప్రచార వాహనం డ్రైవర్ కవ్వింపు చర్యలదా..? లేదా ఇన్ని జరుగుతుండగా అరగంటకు పైగా రాస్తారోకో కొనసాగడానికి అనుమతించిన పోలీసులదా..? అనే ప్రశ్నలు వెల్లువెత్తాయి. సామాన్య ప్రజలు ఇబ్బందిపడుతుంటే, ప్రముఖులు.., మేధావులు స్పందించకపోవడంపై కూడా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల పోటీ ఎంత కఠినమైనా, ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలను ఖండించాల్సిన అవసరం ఉందని రహదారిలో నిలిచిపోయిన ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు.



# అంబేద్కర్ విగ్రహ స్థాపన విషయంలో అడ్వకేట్ కమిషన్‌కు వెళ్లనున్న దళిత సంఘాలు



**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల సారపాక మేజర్ గ్రామపంచాయతీ నగర్ గాంధీ నగర్ లో గత కొంతకాలంగా వివాదంలో ఉన్న అంబేద్కర్ విగ్రహ స్థాపన స్థలంలో అక్రమ కట్టటం పై కోర్టు స్టే విధించినా అట్టి అక్రమార్కులు అధికారుల వార్నింగ్ ను సైతం లెక్కచేయకుండా మళ్ళీ కన్స్ట్రక్షన్ మొదలు పెట్టారు. ఈ విషయం పై మండిపడుతున్న దళిత సంఘాల నాయకులు... ఇది ఇలాగే కొనసాగితే బూర్గంపాడు మండల అధికారుల ఆఫీసులను ముట్టడి చేసి ధర్నాకు దిగటం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ స్థాపన విషయంలో జాప్యం దేనికి వహిస్తున్నారు.. సమాధానం చెప్పండి లేకపోతే దళిత సంఘాల నాయకులు అందరూ అడ్వకేట్ కమిషన్కు వెళ్లి ఇక్కడ జరుగుతున్న విషయాన్ని కూలంకుషంగా వివరించి సంబంధిత అధికారులపై మరియు ఇల్లీగల్ కన్స్ట్రక్షన్ కు సపోర్ట్ చేస్తున్న దుర్మార్గులపై కేసులు నమోదు చేపించి చట్టపరమైన చర్యలు తీసుకునేలా అడుగులు వేస్తామని దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు.

# ఏకగ్రీవ పంచాయతీ సర్పంచ్లు ప్రమాణాస్వీకారం



**నేలకొండపల్లి, మహా:** పంచాయతీ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్లు ఆదివారం ప్రమాణాస్వీకారం చేయించారు. మండలం లోని ఆచార్ల గూడెం పంచాయతీలో ఆదివారం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. తొలుత ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.నాగేశ్వరరావు సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. పంచాయతీ వార్డు సభ్యుడు ఆనం బస్విరెడ్డి నామినేషన్ వేశారు. 4 వ వార్డు సభ్యుడు పులిమి వీరారెడ్డి ప్రతిపాధించారు. 7 వ వార్డు సభ్యుడు గోళ్ల హనుమంత్ బలపరిచారు. దీంతో ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు. సర్పంచ్ ఉప్పలమ్మ తో పాటు, సభ్యులు కూడ ప్రమాణాస్వీకారం చేశారు. ఈకార్యక్రమంలో అమరబోయిన బిక్షం, మార్తి గురవయ్య, సైదులు, రామయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఆజయ్తుండా ఉప సర్పంచ్ ఎన్నిక కు కోరం లేక వాయిదా పడింది. సర్పంచ్ తేజావత్ శివాజీ ప్రమాణాస్వీకారం చేశారు. కట్టుకాచారం లో ఉప సర్పంచ్ గా నెల్లూరి మోహన్రావు ను ఎన్నుకున్నారు. సర్పంచ్ బాణావత్ సైదులు ప్రమాణాస్వీకారం చేశారు.

# పని చేసే వారిని గెలిపించండి



**నేలకొండపల్లి, మహా:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే వారిని సర్పంచ్ గా గెలిపించాలని సీపీఐ జాతీయ నాయకులు భాగం హేమం తరావు పిలుపునిచ్చారు. మండలం లోని మోటాపురంలో కూటమి అభ్యర్ధి ఏలూరి రామారావు విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రజల కోసం పాటుపడే కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. గ్రామాభివృద్ధి కావాలంటే మాయమాటలు నమ్మవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చావా కిరణ్. నున్నా రవికుమార్, బండి రమేష్, రావెళ్ల కృష్ణారావు, బెల్లం పుల్లయ్య, బెల్లం వాసు, తాల్లూరి నాగేశ్వరరావు, భాగం మురళీ, ఇంటూరి ఆశోక్, రంగారావు, గుగులోత్ వీరు, చావా రామయ్య, ఏలూరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ నిజాయితీ



**పినపాక, మహా:** ఎవరైనా రోడ్డుపై డబ్బులు దొరికితే ఏం చేస్తారు? వెంటనే తీసుకుని జేబులో వేసుకుంటారు. అయితే వివరాల్లోకి వెళ్తే పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ తన నిజాయితీని చాటుకున్నారు.ఆదివారం జానంపేటలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఆయనకు రోడ్డు పై 5,600 రూపాయల నగదు దొరికాయి.ఆ నగదు పై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి,ఆ నగదు కోసం వెతుకుతున్న లారీ డ్రైవర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను స్థానికులు అభినందించారు. అతని నిజాయితీపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# కాంగ్రెస్ శ్రేణులతో టిడిపి విస్తృత ప్రచారం



**మణుగూరు, మహా:** మణుగూరు మండలం సమితిసింగారం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆదివారం చేపట్టిన ప్రచారంలో ఉత్సాహంగా కొనసాగింది. సర్పంచ్ అభ్యర్థి బచ్చుల భారతి, వార్డు సభ్యుల అభ్యర్థులను గెలిపించాలని టిడిపి, కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారంలో పాల్గొన్నాయి. రైల్వే గేట్, అరుంధతి నగర్, గ్రామపంచాయతీ కార్యాలయం, రిక్షా కాలనీ ఏరియాల్లో భారీగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, కాంగ్రెస్ నాయకులు వట్టం నారాయణదొర, పుచ్చకాయల శంకర్, మళ్లీడి లోకేష్, సూర రాజు, సుర సుధాకర్, పెంటల వెంకటేష్, నాగేశ్వరరావు, చందర్రావు, పూర్ణ, గౌస్యాబేగం, ఆర్కే రాము తదితరులు పాల్గొన్నారు. సమితి సింగారం 6వ వార్డు దొడ్డి సరోజినీ, 7వ వార్డు కల్కి నాగమణి, 8వ వార్డు చావ శ్రీదేవి, 9వ వార్డు బచ్చుల సుమేష్, 11వ వార్డు దారపునేని హరి, 12వ వార్డు: మిట్టపల్లి మహేష్, 13వ వార్డు: మిట్టపల్లి విజయలక్ష్మి, పురిటి విజయలక్ష్మి తదితరులు పాల్గొని ప్రజలనుద్దేశించి తమ అభ్యర్థిత్వాలను వివరించారు. టిడిపి శ్రేణులు ప్రజలను ఇంటింటికి కలుసుకుంటూ పసుపు జెండా విజయం కోసం ఉత్సాహంగా ప్రచారం సాగిస్తున్నాయి. గత రెండేళ్ల కాల పరిధిలో సర్పంచ్ గా బచ్చుల భారతి చేసిన అభివృద్ధిని, చేయబోయే అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారం కొనసాగించారు.



# తల్లాడలో ఘనంగా జరిగిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం

**తల్లాడ,మహా:** తల్లాడ శ్రీ లక్ష్మీనరసింహ ఫ్రూట్స్ చాంబర్ లో అర్చకులు మణికంఠ గురు స్వామి చే అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది.భారీగా హాజరైన అయ్యప్ప భక్తులు, మహా అన్నదాన కార్యక్రమంను తల్లాడ అయ్యప్ప పీఠం గురు స్వాములు ఈలప్రోలు. లాలయ్య, పెరిక. నాగేశ్వరావు (చిన్నబ్బాయి ), సరికొండ. శ్రీనివాస రాజు,ప్రారంభించారు. ఇరుముడి కార్యక్రమం కి చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా హాజరయ్యారు.ఇరుముడి కార్యక్రమానికి వచ్చినటువంటి భక్తులకి తీర్థ ప్రసాదాలు, మరియు అన్న ప్రసాదం చేశారు.ఈ కార్యక్రమం కి సుమారుగా 5 వేల మంది హాజరైనారు. ఎంతో వైభవంగా కన్నుల పండుగ ఇరుముడి కార్యక్రమం జరిగింది.మొత్తం 80 మంది స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమల బయలుదేరారు. 41 రోజులు కటోర దీక్ష పూర్తి చేసి వచ్చినటువంటి భక్తులకి మహా అన్నదానం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గురు స్వాములు ఈలప్రోలు. లాలయ్య, పొన్న. శ్రీకాంత్, బయ్యావరపు. బాలకృష్ణ, పెరిక. నాగేశ్వరావు (చిన్నబ్బాయి ),బొడ్డు. మల్లయ్య,ధూపాటి నరేష్ రాజు,భద్ర రాజు,అనుమోలు. క్రిష్ణ,వేమిశెట్టి. దిలీప్, మణికంత, వీరభద్రం, గాజుల. నరేంద్ర, గాజుల. నరేష్, బొడ్డు. సత్యం, రాగం స్వాములు పాల్గొన్నారు.





# ట్రస్మ వైరా డివిజన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**తల్లాడ, మహా:** ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం(ట్రస్మ) సర్వసభ్య సమావేశం నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్మ జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి అన్నారు. ప్రాథమిక పాఠశాలల రెన్యువల్ గుర్తింపు కూడా 10 సంవత్సరాలకు పెంచాలన్నారు. ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ , విద్యా శాఖ అధికారి , జిల్లా రవాణా శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశానికి చింతకాని, బోనకల్, వైరా , కొణీజర్ల, తల్లాడ ఏన్కూరు మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైరా డివిజన్ ట్రస్మ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ట్రస్మా డివిజన్ అధ్యక్షుడిగా నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన బోడేపూడి కిరణ్, ప్రధాన కార్యదర్శిగా తల్లాడ యూనివర్సల్ విద్యాలయానికి చెందిన టి కె. ప్రసన్నన్, ట్రెజరర్ గా జె.నరసింహారావు, జాయింట్ సెక్రటరీగా మారిమ్మ్యాక్యురీలేట్ కరెస్పాండంట్ యమునా దాస్, గౌరవాధ్యక్షుడుగా పల్లిపాడు కు చెందిన ఎన్. మాధవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఏన్కూర్ సాయి విద్యానికేతన్ కు చెందిన ఇంద్రారెడ్డి, ఈసీ మెంబర్గా వీరపనేని మల్లికార్జునులను ఎన్నుకున్నారు. ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతన సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ జిల్లా బాధ్యులు సంక్రాంతి రవికుమార్, కొట్టగిరి ప్రవీణ్,పోతినేని భూమేష్, ఠాగూర్ విద్యాలయం కరెస్పాండంట్ రవి, ఉమాశంకర్ ఉమా , మల్లెంపాటి రంజిత్ తో పాటు ఆరు మండలాల ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు హాజరయ్యారు.